# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# యేసు మరియు జక్కయ్య


వ్రాసిన వారు: Edward Hughes
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
వివరించిన వారు: Janie Forest
దత్తత చేసుకున్న వారు: Ruth Klassen


కథ 53 నుండ 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


తెలుగు Telugu



ఒక దినమున యేసు యెరికో పట్టణము గుండా పోతున్నాడు. చాలాకాలం క్రితం ఈ పట్టణము యెహోషువ చేత నాశనము చేయబడింది. ఇప్పుడు ఆ పట్టణము తిరిగి నిర్మించబడగా అనేకమంది ప్రజలు అందులో నివసించారు. వారిలో జక్కయ్య ఒకడు.

1



బహుశా ప్రజల యొద్దనుండి బలవంతముగా పన్నులు వసూలు చేయడంవలన ప్రజలు జక్కయ్యను యిష్టపడలేదు. పన్ను అంతటిని ప్రభుత్వమునకు అప్పగింపక చాలా ధనమును జక్కయ్య తన వద్ద అక్రమంగా ఉంచుకొన్నాడు.

2


తాను చేయుచున్న పనివలన అతడు గొప్ప ధనవంతుడయ్యాడు. బహుశా అతనికి చాలా పెద్ద యిల్లు ఉండి ఉండవచ్చు.
3


కాని జక్కయ్య చాలా పొట్టివాడు. డబ్బు విషయములో మాత్రం చాలా గట్టివాడు. మిగతావారిలాగా అతను ఎత్తు పెరగలేకపోయాడు.
4


దేవుని కుమారునిగా తనను ప్రకటించుకొనిన నజరేతు వాడైన యేసు యెరికో పట్టణములో ఉన్నాడని జక్కయ్య తెలుసుకొని ఆయనను చూడటానికి వెళ్ళాడు. అనేకమంది ప్రజలు గుమిగూడి ఉండుటవలన వారందరూ తనకంటె ఎత్తుగా ఉండుటవలన అతను యేసును చూడలేకపోయాడు.
5


అప్పుడు జక్కయ్య ఒక ఉపాయమును ఆలోచించి పరుగెత్తి యేసును చూచుటకు ఒక మేడి చెట్టెక్కాడు.
6


అతడు మేడిచెట్టు మీద కూర్చుని యేసుకొరకు ఎదురుచూస్తున్నాడు. చెట్టుకొమ్మల మీద కూర్చోవడం జక్కయ్యకు సౌకర్యవంతముగా ఉంది. నేను ఈ చెట్టుమీదనుండి యేసును స్పష్టముగా చూడగలుగుతానని అతను అనుకొని ఉండవచ్చు.
7


యేసు ఆ చోటుకి వచ్చినప్పుడు కన్నులెత్తి- "జక్కయ్యా త్వరగా దిగుము" అని పిలిచినప్పుడు జక్కయ్య తన చెవులను తానే నమ్మలేకపోయాడు.
8













యేసు మరియు జక్కయ్య

ఈ కథను మనము బైబిలులో

లూకా 19వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!